




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 22 మే 2025


# పది రోజులుగా తరలించని వరి ధాన్యం

## రోడ్డుపై బైఠాయించిన రైతులు

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లో తూకం వేసి పది రోజులు కావచ్చిన వరి ధాన్యాన్ని తరలించని వైనం విసుగు చెందిన రంగంపేట పైతర కోనాపూర్ తుక్కాపూర్ వై గ్రామాలకు చెందిన రైతులు రంగంపేట రహదారిపై ధర్నా నిర్వహించారు వరి కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యాన్ని తీసుకువెళ్లిన లారీలు తిరిగి రాకపోవడంతో వరి ధాన్యం బస్తాల్లో నింపిచాలా రోజులు అవుతున్నప్పటికీ అకాల వర్షాల కారణంగా బస్తాల్లోనే మొలకలు వస్తున్న వరి ధాన్యం దీంతో రైతులు భారీగా నష్ట పోయే అవకాశాలు ఉన్నాయని దీనిపై తక్షణమే పై అధికారులు





స్పందించి తమ పరిస్థితులను అర్థం చేసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలనుంది తూకం వేసిన వారి ధాన్యాన్ని లారీలలో తరలించి న్యాయం చేయాలని మెదక్ సంగారెడ్డి రహదారిపై రైతులు ధర్నా నిర్వహించారు కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ రంగంపేట గ్రామానికి చేరుకొని రైతులకు నచ్చచెప్పి తక్షణమే తూకం వేసిన వరి ధాన్యాన్ని మిల్లర్లకు పంపించే ఏర్పాటు చేస్తామని రైతులకు నచ్చజెప్పి అక్కడినుంచి పంపించేశారు.

# రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్న ఎమ్మెల్యే





మిగతా 4లో

# సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ అనురాధ

- ✦ గుడ్ టచ్, బాడ్ టచ్ పై అవగాహన కల్పించాలి
- ✦ పిల్లల, మహిళల రక్షణకు భరోసా కల్పించాలి
- ✦ పిల్లలతో అర్థమయ్యే భాషలో మాట్లాడాలి
- ✦ హాట్ స్పాట్స్ రోజుకు మూడు నాలుగు సార్లు సందర్శించాలి
- ✦ హాట్స్పాట్స్ పై నిఘా పెంచాలి
- ✦ మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి
- ✦ పోక్సో కేసుల వివరాలు యువతి యువకులకు ప్రజలకు తెలిపి అవగాహన కల్పించాలి



మిగతా 5లో

# అక్రమ మట్టి రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తాం

: బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి

- రెండు టిప్పర్లు, రెండు జెసిబి లు సీజ్ చేసిన పోలీసులు



మిగతా 8లో

# ఐకెపి వరి ధాన్ యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

## : అదనపు రెవెన్యూ కలెక్టర్ అబ్దుల్ హమీద్





మిగతా 5లో

# దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువత దేశ ఐక్యత, సమగ్రతలపై దృష్టి పెట్టాలి

## - మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ ది

### : గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ మేజర్ న్యూస్ : దివంగత ప్రధానీ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువత దేశ ఐక్యత సమగ్రతలపై దృష్టి సారించాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లోని దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలను దేశ ప్రజలు ఎన్నడూ మర్చిపోరని స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించిన ఉగ్రమూకలను మట్టుబెట్టించిన ఘనత వారికే దక్కుతుండగా, చివరకు వారి తుపాకి గుండ్లకు బలైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలకు 33% రిజర్వేషన్లు, యువతకు18 ఏళ్లకు ఓటు హక్కు, పంచాయతీలకు నేరుగా నిధులు చేర్చిన ఘనత దివంగత రాజీవ్ గాంధీకి దక్కుతున్నట్లు తెలిపారు. అయితే దేశాన్ని ఆధునికరించాలనే లక్ష్యంతో కంప్యూటరీకరణపై దృష్టి సాధించగా, టెలి కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. సమాచార విప్లవ పితామహుడుగా రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. అయితే కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశాన్ని కులాలు, మతాలు, ప్రాంతాలు పేరిట విభజించి పాలిస్తున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సుఖేందర్ రెడ్డి నక్క రాములు, కర్ణకర్ రెడ్డి, గుంటుకు శీను గాడేపల్లి శీను, నక్క రేగొండ గౌడ్, అజ్గర్, కిష్ఠ రెడ్డి, ఆంజాత్, ఉడెం శ్రీను, చేపల శేఖర్, దప్పు గణేష్, శివుడు జహంగీర్ హసన్ బాల్రెడ్డి అరుణ్ మహంకాళి చంద్రం తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### : మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనలను ఉపాధ్యాయులు అందించాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో ఎస్ జి టి ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.. ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ శిబిరంలో నేర్చుకున్న అంశాలను ప్రభుత్వ పాఠశాలలోని తరగతి గదుల్లో విద్యార్థులకు నేర్పించి వారికి నాణ్యమైన విద్య అందేలా చూడాలని అన్నారు.. ప్రతి విద్యార్థి సమర్థుడని వారిని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉంటుందన్నారు.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆర్థికంగా మాత్రమే వెనుకబడి ఉన్నారని భద్రత ఉపాధ్యాయులు తల్లిదండ్రులలో నమ్మకాన్ని పెంచడం ద్వారా పాఠశాలలో నమోదు శాతం పెంచాలని సూచించారు.. అభ్యసన సమర్థాలలో వెనుకబడిన విద్యార్థులను అభివృద్ధి చేసే విధంగా బోధన వ్యూహాలను రూపొందించి తరగతి గదిలో విద్యార్థులకు బోధనలు చేయాలని పేర్కొన్నారు.. విద్యార్థుల నమోదును విద్యలో నాణ్యతను పెంచడమే లక్ష్యంగా ఈ శిక్షణ ఉద్దేశమని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం ఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# ఫలించిన సమరసత వేదిక పోరాటం

## - నక్కల జాతికి కుల ధ్రువీకరణ - ఎస్ టి.సర్టిఫికెట్లు అందజేత

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నక్కల కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్,నక్కల కులస్తుల రాష్ట్ర సంక్షేమ సంఘం కన్వీనర్ కాలియా యాదగిరి హర్షం వ్యక్తం చేశారు.సమరసత వేదిక ఆధ్వర్యంలో ఎనిమిదేండ్ల పాటు పోరాటం సాగించి చివరకు విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో నక్కల కులస్తులకు అన్ని రంగాల్లో న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్ణయం వెనుక కృషి చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో పాటు రెవెన్యూ యంత్రాంగానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.నక్కల కులస్తులకు





సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అరవింద్ , జిల్లా కన్వీనర్ మాలే రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నక్కల కులస్తులను ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చుతూ కులం సర్టిఫికెట్లను జారీ చేశారనీ అన్నారు.సామాజిక సమరసత వేదిక ఎనిమిదేళ్ల పోరాటంతో నక్కల కులస్తులకు న్యాయం జరిగిందన్నారు. ఉద్యమ బాటలు ఎన్నో అడ్డంకులు న్యాయచిక్కులు ఎదురయ్యాయనీ అన్నారు.అన్నిటినీ చేదిస్తూ నక్కల కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించింది సామాజిక సమస్త వేదిక రాష్ట్రవ్యాప్తంగా నక్కల కులస్తులను ఏకం చేస్తూ ఉద్యమ నిర్మాణం చేపట్టిందన్నారు.రాష్ట్ర గవర్నర్కు విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవడానికి కోర్టు మెట్లను ఎక్కడం జరిగిందన్నారు.ఎస్టీ జాబితాలో చేర్చడానికి కొన్ని వర్గాలు వ్యతిరేకించాయన్నారు.ఎన్ని సమస్యలు ఎదురైనా సామాజిక సమరస్తా వేదిక కార్యకర్తలు పక్కా ప్రణాళికతో అలుపెరుగని శ్రమకు ఓడ్చి విజయం సాధించడం భవిష్యత్తు ఉద్యమాలకు స్ఫూర్తినిస్తుందనడంలో ఇలాంటి సందేహం లేదన్నారు. ఇదే స్ఫూర్తితో సామాజికంగా వెనుకబడ్డ వర్గాలకు న్యాయం జరిగేలో ముందుకు సాగుతామని సమరసత వేదిక ప్రతినిధులు తెలిపారు. 8 ఏళ్ల క్రితం రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా ఉన్న నక్కల కులస్తులకు ఎలాంటి కుల ధ్రువీకరణ లేదు. దాంతో వారు ఎన్నో సంక్షేమ ఫలాలను నష్టపోయారనీ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంలో వెనుకబడిపోయారన్నారు. ఉద్యోగాలకు దూరమయ్యారు. చీత్కారాలకు గురి అయ్యారు ..దీంతో సమరసత వేదిక తన భుజస్కందాలపై సమస్యను వేసుకొని చివరికి విజయతీరాలని అందుకున్నదన్నారు.నక్కల కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చి.. రాజ్యాంగ హక్కులను కల్పించిందన్నారు.




## సబ్సీడీపై పచ్చిరొట్ట విత్తనాల ఎరువులు



బెజ్జంకి మేజర్ న్యూస్ : రైతులు ఆశించిన పంట దిగుబడులకు తమ వ్యవసాయ సాగు భూముల్లో పచ్చిరొట్ట విత్తనాలను వినియోగించాలని మండల వ్యవసాయశాఖ అధికారి సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో యందు పచ్చి రొట్ట ఎరువులు జీలుగ,జనుము సబ్సిడీ విత్తనాలు 50శాతం సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని రైతులు తమ పట్టా పాస్ బుక్,ఆధార్ కాపీలతో వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించాలని సంతోష్ సూచించారు.

## జిన్నారం తాసిల్దార్ గా ఎం.దేవదాస్ బాధ్యతలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల నూతన తాసిల్దార్ గా ఎం.దేవదాస్ బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు.ఆయన సంగారెడ్డి తాసిల్దార్ స్థానం నుంచి జిన్నారం బదిలీపై వచ్చారు. కాగా గతంలో ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ ఎం.బిక్షపతి బదిలీపై హైదరాబాద్ నగరం వెళ్లారు. నూతన తాసిల్దార్ రాకతో కార్యాలయ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని భూ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని తాసిల్దార్ ఎం.దేవదాస్ పేర్కొన్నారు.

## వట్టిపల్లి మండలం, ఖాదరాబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలంలోని ఖాదీరాబాద్ గ్రామంలో బుధవారము, ససీఎం ఎనమల రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం, ఇందిరమ్మ ఇండ్లకు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ జోషి శంకుస్థాపన చేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజయ్య, జై శ్రీనివాస్ ,ఏ ఈ శ్రీవాణి, ఎంపిఓ కాజా ,కార్యదర్శి మల్లేశం, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఏడుపాయల మంజీరా నదిలో గుర్తు తెలియని శవం



కొల్చారం మేజర్ న్యూస్ .. కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో గల ఏడుపాయలకు వెళ్లే ఫస్ట్ బ్రిడ్జి పక్కన గల మంజీరా నది నందు గుర్తుతెలియని ఒక మగ మనిషి శవం నీటిపై గమనించిన అప్పాజీపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కి సమాచారం ఇవ్వగా వెంటనే పంచాయతీ కార్యదర్శి విస్లావత్ అరుంధతి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది వెళ్లి చూడగా ఒక మగ వ్యక్తి శవం నీటిపై గమనించారు వివరాల్లోకి వెళ్తే మరణించినటువంటి వ్యక్తి శవానికి వయసు 30 నుండి 40 సంవత్సరాల మధ్య ఉంటుంది అట్టి వ్యక్తి దుస్తువులు రామ గ్రీన్ కలర్ ఫుల్ షర్ట్ నల్లని జీన్స్ పాయింట్ మెరూన్ కలర్ డ్రాయర్ కలవు మరియు శవం పై ఎడమవైపు చాతి పైన సంగీత అని పచ్చబొట్టు కలదు మరియు ఎడమచేతిపై రామ గ్రీన్ కలర్ ప్లాస్టిక్ బెల్టుతో వాచ్ కలదు మరియు ఎడమ చేయి పై రోల్ గోల్డ్ గల చెవిపోగు కలదు మరియు కుడి చేతి పై నల్లని దారం కలదు. మరియు నడుము పై ఎర్రని నల్లని రెండు వరసల మొలతాడు కలదు. అని పోతంశెట్టిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐపి మహమ్మద్ గౌస్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు శవం యొక్క ఆచూకీ తెలిసినచో ఎస్సై కొల్చారం ఫోన్ నెంబర్ 8712657919. మరియు సిఐ మెదక్ రూరల్ ఫోన్ నెంబర్ 8712657916 నెంబర్లకు తెలియజేయగలరు.

# భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- భారతదేశంలో ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చిన మహానేత రాజీవ్ గాంధీ..**

**: దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ,జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్**

అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి 34వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ అతి చిన్న వయసులో భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రిగా స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ పదవి బాధ్యతలు చేపట్టారని తెలిపారు. భారతదేశంలో ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చిన మహా నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని తెలిపారు. రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన ఐటీ విప్లవం ద్వారా భారతదేశం ఈరోజు ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని తెలియజేశారు. 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించిన నాయకుడు రాజీవ్ గాంధీ. అనేక సంస్కరణలను తన హయాంలో రాజీవ్ గాంధీ తీసుకోవచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనాపురం బాలు యాదవ్ తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్ మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్ కూడావెల్లి డైరెక్టర్ కడవెరుగు నాగరాజు మహిళా అధ్యక్షురాలు




కూతురి సుమలత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడవెలుగు రమేష్ బాల్తే వెంకటేశం ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి ఉత్తమ నరేష్ కూతురి చందు సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాజుల రమేష్ దేవర మైపాల్ యాదవ్ ఎదురు బాలరాజు తిప్పనపోయిన స్వామి తిప్పన బోయిన పున్నవ్వ తిప్పనబోయిన విజయ తదితరులు పాల్గొన్నారు.

# కృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం ఇలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్



రామాయంపేట మేజర్ న్యూస్ నిజాంపేట్ మండలం నందిగామ గ్రామానికి చెందిన నాగరాజు అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు వారి ఇంటి పరిస్థితులను లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ బుధవారం వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఆ తల్లి కడుపుకోత దుఃఖాన్ని చూసిన ఆ తల్లికి మనో ధైర్యాన్ని ఇచ్చి పరామర్శించారు ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్ సురేష్ నాయక్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోల్లు ఆలస్యం

**: సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి**



మద్దూరు/మేజర్ న్యూస్ : అధికారుల నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోల్లు ఆలస్యం అవుతుందని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. బుధవారం మద్దూరు మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి వరి చేనులకు నీరు అందక కరెంటు సరిగా ఉండక అనేక ఇబ్బందులు ఎదుర్కొని పంటలు పండించారన్నారు. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం నెలలు గడుస్తున్న ఐకెపి కోఆపరేటివ్ సొసైటీ లతో పాటు సంబంధిత అధికారుల అలసత్వం వలన వడ్ల సెంటర్లలో నిలిచిపోయాయి అన్నారు. మరోపక్క ఈదురు గాలులు ఉరుములతో కూడిన వర్షాల వలన కల్లాల్లో దాన్యం తడిసి ముద్దయితుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జూన్ వచ్చినప్పటికీ కూడా వడ్లు కొనుగోలు పూర్తి కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, మండల కార్యదర్శి ఎండి షఫీ, మండల కమిటీ సభ్యులు కొండూరు ఎల్ల స్వామి, అల్ద రమేష్, నారదాసు కనకయ్య, వేల్పుల విజయ్ కుమార్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో జరిగే బసవేశ్వర విగ్రహావిష్కరణను విజయవంతం చేద్దాం



సిద్ధిపేట:మేజర్ న్యూస్: ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ లో విశ్వ గురువు మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్ధిపేట బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు నరుకుల శివప్ప కోరారు. బుధవారం సిద్ధిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భద్రప్పతో కలిసి శివప్ప మాట్లాడుతూ జహీరాబాద్ లో నిర్వహించే బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సిద్ధిపేట జిల్లా తరుపున పెద్ద ఎత్తున వీరశైవ లింగ బలిజ సభ్యులు,ప్రజలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పట్టణాధ్యక్షుడు ఉప్పెన గౌరిశంకర్, ఆకుల ప్రశాంత్,గుందే శివకుమార్, మల్లేశం,ఆంజనేయులు,శ్రీనివాస్, రాజశేఖర్,రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తహాసీల్దార్ కు ఘనంగా సన్మానం

మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మిరుదొడ్డి నూతన తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి నీ బుధవారం రోజున కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూపాల్ గౌడ్, భూమా గౌడ్ తో పాటు పలువురు ఆయన్ను కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరండ్ల కృష్ణ గౌడ్, రంగన బోయిన రామకృష్ణ ,ఎర్రోళ్ల నర్సింలు ,మంచాల మల్లేశం, మల్లుపల్లి రత్నం తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరపు భావి పూడ్చివేత



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామం నుండి వల్లంపట్ల గ్రామానికి వెళ్లే రోడ్డుకు ప్రక్కన ప్రమాదకరంగా ఉన్న కలకోటి నరసింహారెడ్డి అనే రైతు వ్యవసాయ బావిని మట్టితో పూడ్చివేసినట్లు మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పక్కన వ్యవసాయ బావి ప్రమాదకరంగా ఉండడంతో రైతును పిలిచి భావి ప్రమాదకరంగా ఉందని దానిని వెంటనే పూడ్చివేయాలని రైతుకు సూచించడంతో బావిలో మట్టి పోసి పూడిపించడం జరిగిందని అన్నారు. రోడ్డు పక్కన ఉండడంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు తెలియక అందులో పడి మరణించే అవకాశం ఉన్నందున ప్రమాద నివారణలో భాగంగా ఈ బావిని పూడ్చడం జరిగిందని అన్నారు. దీనికి సహకరించిన రైతుకు గ్రామ-స్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసిల్దార్




మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండల కేంద్రం తో పాటు మండలంలోని లింగాపూర్ కొండాపూర్ బెక్కల్ బైరాన్ పల్లి గ్రామాలలో ఐకెపి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం దూల్మిట్ట తహసిల్దార్ సింహాచలం మధుసూదన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూల్మిట్ట లింగాపూర్ లోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎక్కువగా నిల్వ ఉన్నట్లు ఆయన తెలిపారు. వాతావరణ శాఖ సూచన మేరకు తెలంగాణలో ఏడు రోజుల పాటుగా భారీ వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేసి మిల్లులకు తరలించే విధంగా అధికారులు సెంటర్ నిర్వాహకులు చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పట్ల నిర్లక్ష్యం వహించకూడదని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది సెంటర్ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో అన్నదమ్ముల మధ్య వైరం కేసు నమోదు

జిన్నారం మేజర్ న్యూస్: జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి గ్రామానికి చెందిన ఓ భూ వ్యవహారంలో ఇద్దరు అన్నదమ్ముల మధ్య వైరం నెలకొంది. ఈ మేరకు భూముల కేటాయింపుల్లో అన్నదమ్ముల మధ్య మాట మాట పెరిగింది. ఈ క్రమంలో సోమవారం సదరు తమ్ముడు కేటాయింపులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ అన్నను ప్రశ్నించగా కోపద్రిక్తుడైన అతను గొడ్డలితో హెచ్చరించాడు. ఈ పరిణామంతో భయాందోళనకు గురైన సోదరుడు పోలీసులను ఆశ్రయించాడు. భూ వ్యవహారంపై నెలకొన్న పరిస్థితులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గారు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసంలో బుధవారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ మరియు వారి కుటుంబ సభ్యులు దేశం కోసం దేశ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారని చివరకు ప్రాణాలను కూడా పోగొట్టుకున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి గుర్తు చేశారు ఆయన ప్రధానిగా ఉన్నపుడు ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని అందులో ముక్యంగా 18 సంవత్సరలు నిండిన యువతి యువకుల ఓటు హక్కును కల్పించారని వారు అన్నారు అలాగే దేశం లో ఐటి రంగాన్ని తెచ్చి దేశానికి ఐటి సేవలను అందించారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజీ రెడ్డి తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మాజీ కౌన్సిలర్ వివేకానంద మాజీ ఎంపిటిసి లు పండరి రెడ్డి, రామ కృష్ణ, దత్తు గౌడ్ న్యాయవాది సంగన్న మాజీ సర్పంచ్



ఈశ్వరప్ప తాలూకా ముద్ర సంఘ అధ్యక్షులు శంకర్ ముదిరాజ్, సంజీవ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వాయిద్, మాజీ ఎంపిటిసి నారాయణ గైని సంగమేశ్వర, మాజీ ఎంపిటిసి పండరి నాథ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ ముదిరాజ్, నాయకులు కార్యకర్తలు దితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి :జిల్లా పంచాయతీ అధికారిని దేవకిదేవి



మద్దూర్/మేజర్ న్యూస్ : గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా పంచాయతీ అధికారిని దేవకి దేవి అన్నారు. బుధవారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈ పంచాయతీ–అప్లికేషన్లపై పంచాయతీ కార్యదర్శులతో డిపిఓ దేవికి దేవి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతలను కాపాడేందుకు అధికారులు కృషి చేయాలని వారు అన్నారు. గ్రామాలలోని వైకుంఠధామాలు డంపింగ్ షెడ్ హరిత నర్సరీల నిర్వహణకు ప్రత్యేకంగా నిధులు వచ్చేవని ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని మల్టీపర్పస్ సిబ్బందితోనే వాటి నిర్వహణను చేయించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఈ పంచాయతీ అప్లికేషన్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామాలకు ప్రత్యేకంగా కొంత డబ్బులను కేటాయించినట్లు వారు తెలిపారు. తాగునీటి సమస్య ఎక్కువగా ఉంటే ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా నిధులను ఖర్చు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మద్దూర్ దూల్మిట్ట మండలాల ఎంపీడీవో లు రామ్మోహన్, వీర రాజు,పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ లిఅంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు

*- అంబేద్కర్ జయంతిని ప్రపంచ జ్ఞానవంతమైన రోజుగా జరపడం భారతీయులందరికీ గర్వకారణం*

*- అంబేద్కర్ ప్రవేశ పెట్టిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు : మాజీ మంత్రి హరీశ్ రావు.*

చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ ......సమాజంలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని విస్తరింపజేయాలనిదీనికి భారత యువ సమాజం మేధావులు నడుంబిగించాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పిలుపునిచ్చారు బుధవారం మెదక్ నియోజకవర్గంలోని చిన్న శంకరంపేట మండలం , గజగట్లపల్లి గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేసి పూలమల వేసి నివాళులు అర్పించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం అందరం కృషి చేయాలని రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రావడం జరిగిందని. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అయినను హైదరాబాదు నడిబొడ్డున పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు అంబేద్కర్ యొక్క ఆలోచన విధానాన్ని కలిగి సమాజంలో సమానత్వాన్ని కోరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలను విస్తరింపజేసి పేద బడుగు బలహీన వర్గాల పిల్లల అభ్యున్నత కోసం కేసీఆర్ గురుకుల పాఠశాలలో ఎన్నో ఆధునిక మార్పులు తీసుకురావడం జరిగిందని ఈరోజున విద్యార్థులు విద్యార్థులు ప్రపంచం మొత్తం తెలంగాణ పేరును నిలబెడుతున్నారని ఆయన తెలిపారు. ప్రపంచంలోనే ఐక్యరాజ్యసమితి ఆయనను గుర్తించి ప్రపంచ జ్ఞానవంతమైన గుర్తించి ఆయన జన్మదినాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటుందని ఆయన తెలిపారు. గవ్వలపల్లి ఎక్స్ రోడ్ వద్ద మాజీ




ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హరీశ్ రావు గారికి ఘన స్వాగతం పలికారు అక్కడినుండి గజగట్ల పల్లి వరకు బాణసంచా లు కాలుస్తూ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారుదళిత సంఘాలు బి ఆర్ ఎస్ శ్రేణులు చేపట్టిన ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు శేరి సుభాష్ రెడ్డి , బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి మండల తాజా మాజీ సర్పంచ్ లు తాజా మాజీ ఎంపీటీసీ లు, సొసైటీ చైర్మన్ లు, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి : జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



మద్దూరు/మేజర్,న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని జిల్లా విద్యాధికారి డి ఈ ఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. మద్దూర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆసక్తికరంగా బోధనను ఆకర్షణీయంగా అర్థవంతంగా నిర్వహించేందుకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక భాష గణిత భావనలను కృత్యాధార పద్ధతిలో పిల్లలకు నేర్పేందుకు నూతన సాంకేతికత ను ఉపయోగించి బోధనలు సులువుగా అందించేందుకు ఈ ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో తెలుగు ఆంగ్లం గణితం పరిసరాల విజ్ఞానంతో పాటు ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ కూడా శిక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. పిల్లలకు వారిలో ఉన్న సామర్థ్యాలను గుర్తించి వారికి అనుగుణంగా బోధనను ఆసక్తికరంగా మార్చి నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు శాతం పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ దూల్మిట్ట మండలాల విద్యాశాఖ అధికారులు వరదరాజు, మీనా ఆంజనేయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూముల రిసర్వే పై ,అవగాహన సదస్సు



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని షాహెద్ నగర్ ,గట్టుపల్లి ,గ్రామంలో బుధవారం నాడు ,భూభారతిలో భాగంగా ,భూముల రిసర్వేపై అవగాహన సదస్సు నిర్వహించినారు. జిల్లా ఏడి, భూముల ,రిసర్వె,ఎలా నిర్వహిస్తారో రైతులకు వివరంగా తెలిపినారు. ఎంఆర్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ! రైతులు ఎవరు అనుమానాలు, అపోహలు పడరాదన్నారు .ఎవరి భూములు ఎవరికి అప్పగించడం ఉండదన్నారు .ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు, గ్రామ పటం ఖరారు చేసి ,సర్వే నెంబర్లు నిర్ణయించడం ,హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్వో ,ఎన్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎమ్మార్వో, జిల్లా ఎడి, గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయాలి

### టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: ఈనెల 23 న సీఎం పర్యటన ఏర్పాట్లను రేపటిలోగా పూర్తి చేయాలని టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.ఈ రోజు ( బుధవారం) ఉదయం టెలి కాన్ఫరెన్స్ లో అధికారులతో మాట్లాడుతూ... హెలిప్యాడ్ పనులు, ప్రజా వేదిక సభ ఏర్పాటు ఎంతవరకు వచ్చాయో అని అడిగి తెలుసుకున్నారు. హెలిపాడ్ నుండి స్తభాస్తలి వేదిక వరకు రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ పనులు, రూట్ల వారీగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రణాళిక వివరాలు, గ్రీనరీ, స్టేజి ఏర్పాట్లు, స్టేజి అలంకరణ, పరిశుభ్రత, మిషన్ భగీరథ త్రాగునీరు, టాయిలెట్స్, సభకు హాజరయ్యే ప్రజల కు సదుపాయాలు అన్ని రేపటిలోగా పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఆర్డీవోలు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమీక్ష సమావేశం నిర్వహించిన
## : పోలీస్ కమిషనర్ అనురాధ

✦ గుడ్ టచ్, బాడ్ టచ్ పై అవగాహన కల్పించాలి ✦ పిల్లల, మహిళల రక్షణకు భరోసా కల్పించాలి
✦ పిల్లలతో అర్థమయ్యే భాషలో మాట్లాడాలి ✦ హాట్ స్పాట్స్ రోజుకు మూడు నాలుగు సార్లు సందర్శించాలి
✦ హాట్స్పాట్స్ పై నిఘా పెంచాలి ✦ మహిళలలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి
✦ ఫోక్సో కేసుల వివరాలు యువతి యువకులకు ప్రజలకు తెలిపి అవగాహన కల్పించాలి



సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ : షీటీమ్, భరోసా, స్నేహిత సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని పోలీస్ కమీషనర్ అనురాధ బుధవారం రోజున పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సూచించారు. షీటీమ్ సిబ్బంది సహాయం కోరి వచ్చే మహిళలు పిల్లల పట్ల గోప్యత పాటించాలని అన్నారు. షీటీమ్స్ సిబ్బందిని కేటాయించాలని ఎస్బి ఇన్స్పెక్టర్కు సూచించారు. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజల రక్షణకు పోలీసులు ఇంకేమైనా చర్యలు తీసుకోవాలా అని అడిగి తెలుసుకోవాలని తెలిపారు. స్కూళ్లకు కాలేజీలకు వెళ్లినప్పుడు పిల్లల యొక్క మానసిక పరిస్థితి గురించి అంచనా వేసి వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి యొక్క బాగోగులు తెలుసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రవర్తిస్తున్న తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలని సూచించారు.మహిళలకు, ఆడపిల్లలకు షీటీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలన్నారు. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలనీ సూచించారు. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు.ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయన్నారు.

షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు గ్రామాలలో, కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దేవాలయాలు, కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని తెలిపారు.మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని సూచించారు.షీటీమ్ బృందాలు గత నెల రోజుల నుండి గ్రామాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించినందుకు అభినందించి త్వరలో రివార్డు అందజేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిద్ధిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వరి ధాన్ యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనికి
## : అదనపు రెవెన్యూ కలెక్టర్ అబ్దుల్ హామీద్





గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో గల ఐకేపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హామీద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అకాల వర్షాలతో తడిచిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలువ ఉండగా వెంటనే లారీలను రప్పించి హమాలీలతో లారీలో వరిధాన్యాన్ని లోడ్ చేయించి మిల్లులకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే దేశంతో ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వ ఉంచకుండా వెంటవెంటనే మిల్లులకు రవాణా చేయాలని, ఆకస్మికంగా వచ్చే వర్షం నుండి ధాన్యాన్ని కవర్లతో కప్పి తడవకుండా చూడాలని, తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది కాబట్టి ఆలస్యం చేయకుండా తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లులకు రవాణా చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రం



నిర్వహకులను ఆదేశించారు. అనంతరం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి జాలిగామ గ్రామానికి చెందిన పెద్ద రైతు సుధాకర్ సుమారు 30 ఎకరాలలో వరిధాన్యాన్ని లాభదాయంగా పండించినందుకు జిల్లా అదనపు కలెక్టర్ అభినందించి శాలువాతో సన్మానించారు.

జిల్లా అదనపు కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, స్థానిక తహసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# దైనందిక జీవితంలో వ్యాయామం తప్పనిసరి
## : జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై సిద్దిపేట రన్నర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 27న జరిగే హాఫ్ మారథాన్ వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ మను చౌదరి పోలీస్ కమిషనర్ అనురాధ బుధవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉత్సాహవంతులైన యువతి, యువకులు పాల్గొనాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వ్యాయామం రన్నింగ్ ,చేయాలన్నారు.హాఫ్ మారతాన్ డిజిటల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు ఆసక్తి గల అభ్యర్థులు ప్రతినిత్యం వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నవారు ఈ రన్ లో పాల్గొనాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నటువంటి క్రీడాకారుల్లో మారతాన్ పరుగు తెలియజేయుటకు ,ప్రోత్సాహపరిచేందుకే హాఫ్ మారథాన్ రన్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఇది గ్రామీణ క్రీడాకారులకు గొప్ప అవకాశం అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజు సభ్యులు హరికృష్ణ,నారాయణరెడ్డి, రాజిరెడ్డి, రమేష్, లింగారెడ్డి, శ్రవణ్ రెడ్డి, జీవన్ రెడ్డి, కృష్ణారెడ్డి శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : శంకరంపేట పట్టణంలో నూతనంగా వేస్తున్న సిసి రోడ్డు పనులను బుధవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పరిశీలించారు.. పెద్ద శంకరంపేట లోని అంబేద్కర్ చౌరస్తా నుండి పాలకేంద్రం వరకు 80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.. సిసి రోడ్డు పనులు నాణ్యమైనవిగా ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు.. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నారా గౌడ్. దాచ సంగమేశ్వర్.. రోమాల సాయిలు తదితరులు ఉన్నారు.

## మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో
# ఉచిత వైద్య శిబిరం
### - ముఖ్య అతిథిగా చింతా ప్రభాకర్ ను ఆహ్వానిస్తున్న నిర్వాహకులు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, సదాశివపేట పట్టణంలోని రవీంద్ర మోడల్ స్కూల్ వద్ద ఉచిత గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్ష శిబిరం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న తీరును పరిశీలించిన డీఈఓ రాధాకిషన్



రేగోడు మేజర్ న్యూస్: ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్లు వృత్యాంతర శిక్షణను ఇస్తున్న తీరును మెదక్ డిఇఓ రాధా కిషన్ బుధవారం రేగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండో రోజు నిర్వహిస్తున్న తరగతులను పరిశీలించారు. డిఇఓ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఈ ఐదు రోజులు నిర్వహించే శిక్షణ తరగతులకు సమయ పాలన పాటించి హాజరు కావాలని తమ నైపుణ్యతను మెరుగుపరచుకొని తరగతి గదుల్లో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన ఉపకరణాలు ఉపయోగించి బోధించాలని డిఇఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురునాథ్, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం



కోహెడ మేజర్ న్యూస్:ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది,శిక్షణ కార్యక్రమంలో రెండవ రోజైన ఉపాధ్యాయులకు వివిధ అంశాల పట్ల రిసోర్స్ పర్సన్లు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది,ఈ కార్యక్రమానికి 91 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు,ఉపాధ్యాయులు విద్యార్థులలో మౌలిక భాషా,గణిత సామర్థ్యాలను ఏ విధంగా వెలికితీయాలో,పీరియడ్ ప్లాన్,లెసన్ ప్లాన్,పాఠ్యప్రణాళికలను ఏ విధంగా తయారు చేసుకోవాలో,విద్యార్థులలో నైతిక విలువలు,సంస్కృతి, సాంప్రదాయాలు,దేశభక్తి,హాస్యం, శ్రమ సౌందర్యం,సామాజిక స్పృహ,సృజనాత్మకత,భాషాభివృద్ధి,ఆత్మవిశ్వాసం తదితర విషయాలు విద్యార్థులలో ఏ విధంగా పెంపొందించాలి అనే అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి రాళ్ల బండి పద్మయ్య మాట్లాడుతూ ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు చెప్పే సబ్జెక్టు వారి అంశాలను చక్కగా నేర్చుకొని,మీ మీ పాఠశాలలలో



అమలుపరిచి,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ లుగా దామోదర్,వెంకటేశ్వర్లు,ఎల్లయ్య,సురేందర్ రెడ్డి,శంకర్, గణేష్,హరిప్రసాద్,బలేశం వేవరించారు.

## జంగిటి స్వామి కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలం బచ్చు రాజ్ పల్లి గ్రామానికి చెందిన జంగిటి స్వామి అనారోగ్య కారణాలతో స్వర్గస్తులైనారు వారి కటిక పేదరిక పరిస్థితిని గమనించి లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తెలియజేయగా బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు గ్రామస్తులు మాట్లాడుతూ మా ఆవేదనను మన్నించి ఈ పేద కుటుంబాన్ని మీరు అందించిన సహాయం ఎన్నటికీ మర్చిపోలేనిది పేద కుటుంబాలముఖంలో చిరునవ్వు కొరకు మీరు పడుతున్న ఈ కష్టం ఎన్నటికీ వృధా కాదు ఈ ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు ఉంటాయని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గారు ఆంజనేయులు గారు గ్రామస్తులు యువకులు బోడపట్ల శ్రీనివాస్ గారు ప్రవీణ్ గారు రామచంద్రం గారు దేవుని మహేష్ గారు స్వామి గారు శ్రీకాంత్ గారు రాజుగారు మరియు లీల గ్రూప్ సభ్యులు సురేష్ నాయక్ గారు బాలకృష్ణ గారు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నై భూపాల్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చిన మహానేత రాజీవ్ గాంధీ అని అన్నారు.అతి చిన్న వయసులో భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రిగా స్వర్గీయ రాజీవ్ గాంధీ పదవి బాధ్యతలు చేపట్టారని తెలిపారు. రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన ఐటీ విప్లవం ద్వారా భారతదేశం నేడు ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని తెలియజేశారు.18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించిన నాయకుడు అని అన్నారు.ఎన్నో



సంస్కరణలను తన హయాంలో జరిగినాయనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంచాల మల్లేశం ,రంగనబోయిన రామకృష్ణ ,నేరండ్ల కృష్ణ గౌడ్ ,ముల్లుపల్లి రత్నాకర్, పరశురాములు , తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



రామాయంపేట మేజర్ న్యూస్ నిజాంపేట మండలానికి చెందిన రఘు తండ్రికి పక్షవాతం తల్లి పారిశుద్ధ కార్మికురాలు వారి ఇంటి ఆర్థిక పరిస్థితిను గమనించిన కొడుకు రఘు పొట్టకూటి కోసం హైదరాబాదుకు వెళ్లి పని చేసుకుంటున్నారు దురదృష్టశవతు తను ఆక్సిడెంట్ లో ప్రాణాలు వదిలారు ఇట్టి విషయాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తెలియజేయగా బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆ తల్లి దుఃఖాన్ని చూసి అందరి కళ్ళలో కన్నీళ్లు వచ్చాయి ఆ తల్లికి మనోధైర్యాన్ని నింపి పరామర్శించారు ఇలాంటి దయనీయ స్థితిలో ఉన్న కుటుంబాలకు చేసే ఈ ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బండారి చంద్రం నాగరాజు కిరణ్ సాయి నవీన్ మరియు లీల గ్రూప్ సభ్యులు సురేష్ నాయక్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట,మండల కేంద్రంలో బుధవారం భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులుమాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు,ముత్యాల మధుసూదన్ రెడ్డి,గరుగుల శ్రీనివాస్,లింగస్వామి, తాడెంవెంకటేష్, ఋషికేష్,అంజి రెడ్డి,బన్నీ, తదితరులుపాల్గొన్నారు.

## వధువు వివాహానికి పుస్తె మట్టెల వితరణ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట కు చెందిన మంగలి విజయరవి,ల కుమార్తె రేణుక వివాహానికి బుధవారం గ్రామస్తుడు పంజా మహేందర్, పుస్తె మట్టెలను అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ, నసీరుద్దీన్, వై వెంకటేశం, తీగల రాజేందర్ గౌడ్, పెద్దపైడి రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలో రజాక్ పల్లి గ్రామానికి చెందిన బాల మల్లవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతురాలి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీల కనకరాజు 5వేల రూపాయలతోపాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రవి,శ్రీకాంత్, కనకరాజు,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు



చేర్యాల ,మేజర్ న్యూస్ : భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ సిద్దిపేట జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగంరెడ్డి చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం కొమురవెల్లి దేవాలయ మాజీ చైర్మెన్ ఆడెపు చంద్రయ్య మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్ డైరెక్టర్లు అల్లం శ్రీనివాస్,మామిడాల నాగరాజు, కాటం శ్రీనివాస్, పోతుగంటి ప్రసాద్, అంబాల రాము గౌడ్ పచ్చిమడ్ల వెంకటయ్య,గూడ రాజిరెడ్డి,చింతల మల్లేశం,గద్దలు మహేందర్,తుమ్మలపల్లి సంతోష్, బండి శ్రీనివాస్, గోనే కిషన్,బడే మియా,మల్లిగారి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ను కలిసిన టీఎన్జీవో సభ్యులు

సంగారెడ్డి మేజో న్యూస్...తాజాగా సంగారెడ్డి జిల్లా తాసిల్దార్‌గా బదిలీపై వచ్చిన జయరాం ని టీఎన్జీవో సంఘం అధ్యక్షులు జావీద్ అలీ , సెక్రటరీ రవి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ సేవల ప్రాధాన్యత, ప్రజల మేలు కోసం కలిసి పనిచేయాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.జయరాం గతంలో నిర్వహించిన పరిపాలనకు విశేషమైన గుర్తింపు లభించిందని, ఆయన అనుభవం సంగారెడ్డి ప్రజలకు ఉపయోగపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. తాసిల్దార్‌గా ఆయన నియామకం జిల్లా పరిపాలనను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.కలసిన సమయంలో ఉద్యోగుల సమస్యలు, వారి పై చర్చ జరిగిందనీ, అధికారుల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని టీఎన్జీవో నేతలు ఆకాంక్షించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటే, పాలన పట్ల నమ్మకం పెరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా నాయకులు తాసిల్దార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఆయన సేవలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి నిర్మల రాజకుమారి, ఆంజనేయులు,పట్టణ సెక్రెటరీ యాదవ్ రెడ్డి నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం అధ్యక్షులు షరీఫ్ దుర్గయ్య, నరసింహ రెడ్డి, శంకర్ ఇతర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులతో
## జాతీయ లోక్ అదాలత్ కొరకు సమన్వయ సమావేశం

సంగారెడ్డి మేజర్ న్యూస్...జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సూచనలతో, మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి సునీత రవీంద్ర రెడ్డి అధ్యక్షతన ఈ రోజు జిల్లా కోర్టు సంగారెడ్డి నందు ఇన్‌ఛార్జ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి .డి.వి.ఆర్. తేజో కార్తీక్ అధ్వర్యంలో బ్యాంకుబీ ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులతో ఈ వచ్చే నెల 14 వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి సునీత రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల 14 వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నందు మోటార్ వెహికల్ అక్సిడెంట్ కేసులుబీ బ్యాంకు మొండి బకాయిలు చిట్ ఫండ్ ఈపి కేసులు రాజీపడే అన్ని కేసులను త్వరితంగా పరిష్కారం అయ్యే విదంగా కేసులను ఎక్కువ సంఖ్యలో కేసులు పరిస్కరించేలా కృషి –చేయాలనీ కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా చూడాలని తెలిపారు.ఈ సమావేశం నందు మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి సునీత రవీంద్ర రెడ్డి ,ఇన్‌ఛార్జ్ జిల్లా న్యాయ




సేవాధికార సంస్థ కార్యదర్శి డి.వి.ఆర్. తేజో కార్తీక్ , బ్యాంకు, ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులు క్లైమేట్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు..

# మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కి ఆత్మీయ స్వాగతం పలికినా నవ దంపతులు



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూర్ మండల్ చందర్ నాయక్ తాండ (డోవుర్)కు చెందిన మారుతి కూతురు వివాహానికి బుధవారం హాజరైన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి నవవధువులు శ్రీలేఖ, సంజీవులు గిరిజన సంప్రదాయం ప్రకారం తిలకముదిద్ది హారతి ఇచ్చి సాదర స్వాగతం పలికారు గత టీఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఈరోజు మా గిరిజన ఆడపిల్లల పెండ్లిలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి అని అంతకముందు ఆడపిల్లలను పెంచి పోషించి పెళ్లి చేయాలంటే మా తల్లిదండ్రులు చాలా కష్టపడేవారు అని భూపాల్ రెడ్డి విన్నవించారు మేము మాజీ సీఎం కేసీఆర్ మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పాటిల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు సలీం, కార్యకర్తలు నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలులో అధికారుల నిర్లక్ష్య వైఖరి-సిపిఎం ఆముదాల మల్లారెడ్డి

మద్దూరు, మేజర్ న్యూస్....సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రములో బుధవారం సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పాల్గొన్నాడు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ...అధికారుల నిర్లక్ష్యం వల్ల వడ్ల కొనుగోలు ఆలస్యం జరుగుతోందని అన్నాడు.రైతులు ఆరుగాలం కష్టపడి వరి చేనులకు నీరు అందక కరెంటు సరిగా ఉండక అనేక ఇబ్బందులు ఎదుర్కొని పండించిన పంటలను కోసి వడ్ల కొనుగోలు కేంద్రాలలో పోసి నెలలు గడుస్తున్న ఐకెపి,కోఆపరేటివ్ సొసైటీ లతోపాటు సంబంధిత అధికారుల అలసత్వం వలన వడ్లు సెంటర్లలోనే నిలిచిపోయాయని,మరోపక్క



ఈదురు గాలులు ఉరుములతో కూడిన వర్షాల వలన కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దయితుందని,దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,జూన్ వచ్చినప్పటికీ కూడా వడ్ల కొనుగోలు పూర్తి కాకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నాడు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశాడు.లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించాడు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఆలేటి యాదగిరి,మండల కార్యదర్శి ఎండి షఫీ,మండల కమిటీ సభ్యులు కొండూరు ఎల్ల స్వామి,అల్ల రమేష్,నారదాసు కనకయ్య,వేల్పుల విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# డీలర్లకు ఈపాస్ అందజేత





రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని రైతు వేదికలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రాయికోడ్ డివిజన్ ఫర్టిలైజర్ డీలర్లకు ఈపాస్ మెషిన్లు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాయికోడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ మాట్లాడుతూ డివిజన్లో ఎక్కడ కూడా పత్తి విత్తనాల కొరత లేకుండా చూసుకోవాలని డీలర్లకు దిశానిర్దేశం చేయడం జరిగింది. లిఇతర రాష్ట్రాల నుంచి వచ్చే విత్తనాలను ఎవరూ కూడా తీసుకోవద్దు. సర్టిఫైడ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయగలరు లిఫర్టిలైజర్లు కానీ పెస్టిసైడ్లు కానీ విత్తనాలు కానీ అన్నీ కూడా ఎమ్మార్పీ ధరలకు మాత్రమే రైతులకు అమ్మాలి కొనుగోలు చేసిన ఎరువులకు గాని పురుగుమందులకు గాని విత్తనాలకు గాని రైతులకు బిల్ తప్పనిసరిగా ఇవ్వాలి అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణాలలో స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్ లో యధావిధిగా రోజువారి అప్డేట్ చేయాలి తదుపరి కోరమన్డల్ కంపెనీ వారు డీలర్లకు ఈ–పాస్ మిషన్ల యొక్క పనితీరును మరియు పనిచేయు విధానాలను సావివరంగా వివరించడం జరిగింది.ఈయొక్క కార్యక్రమంలో రాయికోడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, సత్యనారాయణ ఏవో సారిక మూడు మండలాల మండల వ్యవసాయ అధికారులు, రాయికోడ్ డివిజన్ ఫర్టిలైజర్ డీలర్లు మరియు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



రేగోడు మేజర్ న్యూస్: పాత కేసు పెండింగ్లో ఉండటం.. ఉద్యోగం పోవడం వలన మానసిక ఒత్తిడికి తట్టుకోలేక ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రేగోడు మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ పోచయ్య కథనం ప్రకారం.. వెంకటాపూర్ గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ (30) గతంలో మిషన్ భగీరథలో ఉద్యోగం చేసేవాడు. ఓ కేసు వలన తన ఉద్యోగం పోయింది. అప్పటి నుంచి మానసిక ఒత్తిడికి లోనయ్యాడు. మంగళవారం తన కుమారుడి జనన ధృవీకరణ పత్రం కోసం జ్ఞానేశ్వర్ పెద్దశంకరంపేటకు వెల్లాడు. ఆ రాత్రి ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో బుధవారం తమ చేనులో చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయినట్లు కుటుంబీకులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతుడిని నారాయణఖేడ్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏస్ఐ పేర్కొన్నారు.

# మండలంలో ఎక్కడ కూడా విత్తనాల కొరత లేకుండా చూడాలి

## : సత్యనారాయణ



రాయికోడ్ మేజర్ న్యూస్...... రాయికోడ్ మండల పరిధిలోని రైతు వేదికలో బుధవారం నాడు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రైకోడ్ డివిజన్ ఫర్టిలైజర్ డీలర్లకు ఈపాస్ మెషిన్లు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాయికోడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ మాట్లాడుతూ డివిజన్లో ఎక్కడ కూడా పత్తి విత్తనాల కొరత లేకుండా చూసుకోవాలని డీలర్లకు దిశానిర్ధేశం చేయడం జరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే విత్తనాలను ఎవరూ కూడా తీసుకోవద్దు.సర్టిఫైడ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయగలరు ఫర్టిలైజర్లు కానీ పెస్టిసైడ్లు కానీ విత్తనాలు కానీ అన్నీ కూడా ఎమ్మార్పీ ధరలకు మాత్రమే రైతులకు అమ్మాలి కొనుగోలు చేసిన ఎరువులకు గాని పురుగుమందులకు గాని విత్తనాలకు గాని రైతులకు బిల్ తప్పనిసరిగా ఇవ్వాలి అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణాలలో స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్ లో యధావిధిగా రోజువారి అప్డేట్ చేయాలి తదుపరి కోరమన్డల్ కంపెనీ వారు డీలర్లకు ఈ-పాస్ మిషన్ల యొక్క పనితీరును మరియు పనిచేయు విధానాలను సావివరంగా వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రైకోడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, సత్యనారాయణ, మూడు మండలాల మండల వ్యవసాయ అధికారులు, రాయికోడ్ డివిజన్ ఫర్టిలైజర్ డీలర్లు మరియు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంకర్లను, వాటర్ పైపు లైన్ పనులను పరిశీలన

## - జిల్లా అడిషనల్ కలెక్టర్, ఏ సి ఎల్ బి గరీమ అగర్వాల్



గజ్వేల్, మేజర్ న్యూస్ : గజ్వేల్ పట్టణంలోని అమృత్ 2.O లోని భాగంగా నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంకర్లను మరియు వాటర్ పైపు లైన్ పనులను జిల్లా అడిషనల్ కలెక్టర్, ఏ సి ఎల్ బి గరీమ అగర్వాల్ పరిశీలించడం జరిగినది. తదనంతర డంపింగ్ యార్డ్ లోని బయోమైనింగ్ చేయబడిన జీరో వేస్ట్ ను, డి ఆర్ సి సి లోని డ్రై వేస్ట్ ద్వారా రీసైక్లింగ్ కు పంపు పొడి వనరులను పరిశీలన చేయడంతో పాటు తడి చెత్త ద్వారా చేయు కంపోస్టు విధానాన్ని, షెడ్ లలోని నిల్వ ఉన్న కంపోస్టును పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ గోల్కొండ నర్సయ్య, కార్యాలయ సిబ్బంది పలుగోనడం జరిగినది.

# ఐదవరోజు ఘనంగా కొనసాగిన ఆలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలు

## : హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు

సిద్దిపేట:మేజర్ న్యూస్:సిద్దిపేట పట్టణంలోని స్థానిక శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం చిన్న జీయర్ స్వామి తీర్థగోష్టి నిర్వహించారు.అనంతరం నిర్వహించిన మహా కుంబాభీషేకంలో స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అర్ధ శతాబ్దపు స్వర్ణోత్సవాలకు తమ ఆహ్వానం



మేరకు విచ్చేసిన శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయన చిన్న జీయర్ స్వామి వారి పాదపద్మములకు నమస్కరిస్తున్నానన్నారు.తనకు ఈ ఉత్సవాల్లో వారితో కలిసి పాల్గొనడం ఎంతో సంతోషదాకమైన విషయమని తెలిపారు.స్వామి వారితో తనకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందని 1996లో జరిగిన బ్రహ్మ యజ్ఞంతో ఏర్పడిన అనుబంధం ఈ ఆలయం 50వ ఉత్సవ సందర్భంగా వారితో పాటు పాలు పంచుకోవడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు.సిద్దిపేటలో శ్రీ వెంకటేశ్వర దేవాలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలకు చిన్నజీయర్ స్వామి వారు మూడు రోజుల సమయం ఇవ్వడం మనందరి అదృష్టంగా భావిస్తున్నానని ఈరోజు మల్లి చిన్నజీయర్ స్వామివారితో మీ



అందరి ముందు ఇలా ఉండటం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు.ఆలయ విశేషం గురించి వివరిస్తూ ఈ ఆలయాన్ని 75 లో పెద్ద జీయర్ స్వామి పర్యవేక్షణలో ప్రతిష్ట చేసుకుని 1991లో రాజగోపురం చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో చేసుకున్నామని గుర్తు చేశారు.మళ్ళీ ఈ స్వర్ణోత్సవాలు చిన్న జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో జరుగుతున్నాయి ఇది మన అదృష్టం మనం ఎంతో పుణ్యం చేసుకుంటే ఈ అవకాశం దక్కుతుందని తెలిపారు.అన్నదాన సత్రానికి అవసరమైన ఐదు వేల స్క్వేర్ ఫీట్ ల గ్రానైట్ ని 15రోజుల్లో ఏర్పాటు చేస్తానని భక్తి మార్గాన్ని మించిన మార్గం ఇంకొకటి లేదని స్పష్టం చేశారు.భగవంతుని సేవ ద్వారా మనుసు ఎంతో తేలికవుతుందని,కొత్త ఉత్సాహం వస్తుందని తద్వారా ఎంతో ఆనందాన్ని పొందుతామని చెప్పారు.జీవితంలో ఎంత ఎత్తు ఎదిగినా ఎంత సంపాదించినా దొరకని తృప్తి,ఆనందం దేవుని సేవలో లభిస్తుందన్నారు.దానాలకైనా, ధార్మిక కార్యక్రమాలకైనా ఎప్పుడూ కూడా ముందుండేది మన సిద్ధిపేట బిడ్డలేనని అన్నారు.చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా సిద్దిపేట ప్రజల మీద ఉండాలని కోరారు.సాయంత్రం పూజా కార్యక్రమాల్లో భాగంగా స్వామివారి రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనతో

## అందరూ ఆనందంగా ఉండాలి

### - అంబాజీపేట లో రేణుక ఎల్లమ్మ జాతర హాజరైన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



చిన్న శంకరంపేట మేజర్ న్యూస్.... రేణుకా ఎల్లమ్మ తల్లి దీవెనతో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆకాంక్షించారు.మంగళ వారం ఆయన మండల పరిధిలోని అంబాజీపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనం గా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు అమ్మవారిని తన అనుచరులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి దర్శించు కున్నారు.

# అక్రమ మట్టి రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తాం

## : బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి

### - రెండు టిప్పర్లు, రెండు జెసిబి లు సీజ్ చేసిన పోలీసులు



జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే సంఖ్య 79 లో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న రెండు జెసిబి లు రెండు టిప్పర్లను స్థానికుల ఫిర్యాదులతో బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి కేసు నమోదు చేసి సీజ్ చేశారు.గత కొంతకాలంగా మున్సిపాలిటీలో అక్రమంగా అర్ధరాత్రి భారీగా టిప్పర్లలో మట్టి స్థానికంగా పరిశ్రమలకు తరలిస్తున్నారని వచ్చిన ఫిర్యాదులపై స్పందించి కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

# రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన

## అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఖరీఫ్ 2024 25 సిఎంఆర్ బాకీ ఉన్న మిల్లర్ల తో కలెక్టరేట్లో బుధవారం రోజున అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఖరీఫ్ 2024 25 లో 126 మిల్లులకి ధాన్యం ఇవ్వడం జరిగిందని మిల్లర్లు 1,91,769 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ డెలివరీ కి గాను 1,17,549 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ డెలివరీ చేయడమైనదనీ అన్నారు. 74,221 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ డెలివరీ చేయవలసి ఉన్నదన్నారు. సిఎంఆర్ డెలివరీ చేయుటకు గడువు ఈ నెల 31 తో ముగుస్తుందన్నారు.మిల్లర్లు అందరూ గడువులోపు సీఎంఆర్ డెలివరీ పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. గడువులోపు సీఎంఆర్ డెలివరీ చేయని మిల్లర్లపై అగ్రిమెంట్ కండిషన్స్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లైస్ ప్రవీణ్, డిసిఎస్ఓ ఇంచార్జ్ సాయి రవి మరియు ఇతర సివిల్ సప్లైస్ అధికారులు పాల్గొన్నారు.